మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు ఘన స్వాగతం

పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

వినోద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఓ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం జిల్లాకు వచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లగా, ఎమ్మెల్సీ పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల వేణు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, మార్నేని రఘు, కిరణ్, మడత వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ పరామర్శ

మరిపెడ: జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు చిన్నాన్న వాసుదేవరావు బీచురాజుపల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ రవీందర్ రావు శనివారం వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సోమయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దయాకర్‌రావు

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, సెప్టెంబర్ 28: ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.ఉప్పరగూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నీలం సోమయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని దయాకర్‌రావు పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, నాయకులు సుధీర్ కుమార్, సమ్మయ్య, రఘు, వెంకట్రామయ్య, షర్ఫుద్దీన్, పటేల్‌నాయక్, భాస్కర్‌రావు, శ్రీనివాస్, సోమనర్సయ్య, వేణుసాగర్, హరీశ్‌యాదవ్, అనుదీప్ ఉన్నారు.

బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన పట్టణంలో శనివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బ్రాహ్మణపల్లికి చెందిన ముద్దుంగుల నర్సమ్మ (65)బ్యాంకు పనిపై పట్టణానికి రాగా రోడ్డు దాటుతుండగా ఓ బైక్ ఢీకొట్టింది. దీంతో నర్సమ్మ తలకు బలమైన గాయాలు అవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బంధువులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
I, ETURI LAXMI NARSIMHA RAO (NEW NAME), PREVIOUSLY CALLED ETURI LAXMI NARASIMHA RAO (OLD NAME) and R/o H.No. 6-4-38, BRAHMANAWADA, HANAMKONDA, HANUMAKONDA 506001, T.G, INDIA AND SOLEMNLY DECLARE.

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
★ I, RAVINDAR REDDY POTHIREDDY S/o PAPIREDDY POTIREDDY (New Name), previously called RAVINDER REDDY POTIREDDY S/o PAPIREDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SRI LATHA POTHIREDDY W/o RAVINDAR REDDY POTHIREDDY (New Name), previously called SHRILATA POTIREDDY W/o RAVINDER REDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

BUSINESS OFFER



★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- జిల్లాస్థాయి అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గార్ల: సీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గార్ల: మండలంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. అన్నిశాఖల కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దవాఖానల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. గార్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్సీ బాలుర హాస్టల్, గుంపెళ్లగూడెం, గార్ల అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లెదవాఖాన, ముల్కనూరు, మండల పరిషత్ హైస్కూళ్లలో తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఇంటింటి సర్వే చేసి జ్వరపీడితుల వివరాలు సేకరించి మందులు అందించాలని సూచించారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం అందించాలని వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ స్థానికంగా ఉంటూ నిత్యం పిల్లలను గమనిస్తూ వైద్య, ఆరోగ్యశాఖలతో పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, తాగునీటితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలన్నారు. 'మనఊరు– మనబడి'లో చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. తరగతి, వంట గదులు, డైనింగ్ హాల్స్‌ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో వైద్య, విద్య, ఆరోగ్య, శానిటేషన్‌పై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్కాప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమ నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, డాక్టర్ హన్మంతరావు, పంచాయతీ కార్యదర్శి కిషన్, ఉపాధ్యాయులు మాలోత్ శివనాయక్ రామచంద్రు, రమేశ్, సుందర్‌కుమార్, గంగావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి

మహబూబాబాద్ రూరల్: విద్యార్థుల్లోని ప్రతిభను ఉపాధ్యాయులు బోధన ద్వారా వెలికి తీయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన యువజన క్రీడోత్సవాలను ఆయన సందర్శించి మాట్లాడారు. స్వామి వివేకానందా జయంతి ఉత్సవాల్లో భాగంగా 15 ఏండ్ల నుంచి 29 సంవత్సరాలలోపు వారికి డ్యాన్సింగ్, వ్యాస రచన, సోలో పర్ఫామెన్స్ నిర్వహిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలించి ప్రయోగాల గురించి అడిగి తెలుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు అనిల్, సురేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు. అదే విధంగా జిల్లాలోని వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వివిధ వసతి గృహాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు నరసింహస్వామి, నర్మద, వార్డెన్లు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

తొర్రూరు, సెప్టెంబర్ 28: ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిని అడిగి తెలుసుకన్నారు. 100 కాల్స్‌పై అప్రమత్తంగా వ్యవహరించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్పీ వెంట సీఐ జగదీశ్, ఎస్సైలు ఉపేందర్, రాంజీనాయక్, ట్రైనీ ఎస్సై కృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల వేతనాలు విడుదల చేయాలి

దంతాలపల్లి, సెప్టెంబర్ 28: గ్రామస్థాయి చిరు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు చిల్ల నిరంజన్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. వీవోఏల సమస్యలను పరిష్కరించాల ని, ఉద్యోగ భద్రత కల్పించి, గౌరవ వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరారు.

దంతాలపల్లిలో ప్లాస్టిక్ కోడిగుడ్లు..

ప్లాస్టిక్ కోడిగుడ్లు

దంతాలపల్లి, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలో ఓ వ్యక్తి ఇంటింటికీ తిరిగి కోడిగుడ్లు అమ్ముతుండగా గ్రామానికి చెందిన నాగరాజు రూ.150 ఇచ్చి 31 గుడ్లను కొనుగోలు చేశాడు. వాటిలో ఒకటి ఆమ్లెట్ వేయగా అనుమానం రావడంతో బయట కిరాణం షాపులో మరో ఐదు కోడిగుడ్లు తీసుకొచ్చి ఇవి రెండు ఉడకబెట్టాడు. దానిలో రెండు ప్లాస్టిక్ కోడిగుడ్లు ఉండడంతో నాగరాజు, స్థానికులు అవాక్కయ్యారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

సుధాకర్ (ఫైల్)

దంతాలపల్లి, సెప్టెంబర్ 28: ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో మనస్తాపానికి గురై ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కుమ్మరికుంట్లలో శనివారం జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బైరి సుధాకర్ (56) మరిపెడ ప్రభుత్వ దవాఖానలో ఎల్‌డీసీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితి సహకరించకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు కళాశాల విద్యార్థులు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా ల విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలకు ఎంపికైనట్లు స్పోర్ట్స్ ఇన్‌చార్జి ఏ సుధాకర్ తెలిపారు. నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠ శాల మైదానంలో అండర్–19 బాల,బాలకల విభాగంలో శనివారం జిల్లాస్థాయి షూటింగ్‌బాల్ పోటీలు నిర్వహించారు. బాలికల విభాగంలో ఎం కల్పన, జీ అక్షిత, బాలురు విభాగంలో ఎండీ ఆసఫ్, బీ సాగర్, జీ అన్వేశ్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 2నుంచి 5వరకు నారాయణఖేడ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

రాజీయే రాజమార్గం

- సీనియర్ సివిల్ జడ్జి సురేశ్
- జాతీయ లోక్ అదాలత్‌లో 2886 కేసుల పరిష్కారం

మహబూబాబాద్ రూరల్: కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ జడ్జి సురేశ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: కక్షిదారులకు రాజీయే రాజ మార్గమని, ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షణికావేశంలో భార్యాభర్తలు ఘర్షణ పడి పిల్లలను వదిలి కేసులపాలు అవుతున్నారని, ప్రస్తుతం కుమారులు తల్లిదండ్రులను చూడడం లేదనే కేసులు సైతం ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటిని సైతం కుటుంబ సభ్యులు రాజీ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు సివిల్ జడ్జి తిరుపతి, పీపీ వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి, జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1,780 కేసులు పరిష్కారమయ్యాయని, రూ.1,33,50,900 జరిమానా విధించినట్లు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ తెలిపారు. బ్యాంక్ కేసులు 83, జరిమానా రూ.14.63లక్షలు, టెలిఫోన్ కేసులు 14, జరిమానా రూ.19,753, సైబర్ కేసులు 24, జరిమానా రూ.7,78,971, పెట్టీ కేసులు 649, జరిమానా రూ.1,63,345, విద్యుత్ చౌర్యం కేసులు 269, జరిమానా రూ.3.18లక్షలు, క్రిమినల్ 715, జరిమానా రూ.3,27,9 00, మోటర్ వాహనాలు 15, జరిమానా రూ.1,18,63వేలు, సివిల్ కేసులు 5, జరిమానా రూ.11.60లక్షలు, మనోవర్తి కేసులు 3, గృహహింస కేసులు 3 పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

తొర్రూరులో 1,106 కేసులు..

తొర్రూరు: మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1,106 కేసులు పరిష్కరించారు. 85 సివిల్, 985 పెట్టీ కేసులు, 18 సైబర్, క్రైమ్, 6 బ్యాంకు రికవరీ కేసులు, 15 ఎక్సైజ్ కేసులు పరిష్కరించి నిందితులకు రూ.1.37కోట్ల జరిమానా విధించినట్లు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత తెలిపారు. రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీపీ రేవతిదేవి, బార్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, లోక్‌అదాలత్ బెంచ్ సభ్యులు కృపావతి, సీఐ జగదీశ్, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్ అధికారుల చెంతకు చిన్నారి..

పెద్దవంగర, సెప్టెంబర్ 28: మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆడపిల్లను అమ్మకానికి పెట్టిందని ఆరోపణలు రావడంతో అధికారులు శనివారం విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆడపిల్లను అమ్మేందుకు యత్నించగా అధికారులు జిల్లా కేంద్రంలో విచారణ చేపట్టడంతో పాటు తల్లిదండ్రులు, విక్రయం చేపట్టిన వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చి చైల్డ్‌లైన్ అధికారులు చిన్నారిని చేర్చుకున్నారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్, ఐడీఎస్ఎస్ అధికారులు మాట్లాడుతూ.. పిల్లలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుట్టిన పిల్లలను పోషించే స్థోమత తల్లిదండ్రులకు లేకుంటే అధికారులు, లేదా ఐసీడీఎస్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

ఏడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నెల్లికుదురు, సెప్టెంబర్ 28: ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 7 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. మండల కేంద్రం శివారు ఆకేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం ఇసుకను రవాణా చేస్తున్న మునిగలవీడుకు చెందిన 3, బ్రాహ్మణకొత్తపల్లి 2, నెల్లికుదురు ఎస్సీ కాలనీ వద్ద 2 మొత్తం 7 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

కుల వివక్షను అరికట్టాలి : ఎన్డీ

కేసముద్రం, సెప్టెంబర్ 28: కుల వివక్షను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు శివ్వారపు శ్రీధర్ అన్నారు. సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జ్యోతీరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. మహిళలపై హత్యాచారాలు, అత్యలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కొట్టం అంజన్న, బట్టు నాగేశ్వరరావు, బట్టుమేకల రాజు, నాగమల్లు, సకినాల ఐలయ్య, ప్రవీణ్, యాదయ్య, సురేశ్, రమేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

తొర్రూరు, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన హమాలీ కార్మికుడు నకరకంటి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబానికి సహాయంగా మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ 50 కిలోల బియ్యం శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి కృష్ణమూర్తి, స్వామి, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, నాయకులు పల్ల వెంకన్న, యాకయ్య, మురళి, యాదగిరి, రవి, కృష్ణ, యువజన నాయకులు రాజశేఖర్, రాజు, రమేశ్, నాగరాజు, భరత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'ఆయిల్ పామ్'పై రైతులకు అవగాహన ఉండాలి

నర్సింహులపేట: ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

తొర్రూరు, సెప్టెంబర్ 28: రైతులు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. శనివారం మండలంలోని ఫత్తేపురం రెవెన్యూ శివారులో పంటల వివరాల నమోదును శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం పంట వివరాల నమోదు ఆవశ్యకతను వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్‌చంద్ర, రైతులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట: ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని డీఏవో విజయనిర్మల హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంతో పాటు జయపురం గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆమె ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఎరువుల బస్తాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. కొనుగోలు చేసిన ఎరువులకు రశీదులు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్, ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం ఉండాలన్నారు. తనిఖీలో ఏవో వినయ్‌కుమార్, ఏఈవో విష్ణు ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

గార్ల: గోదాంను తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీనివాస్

కురవి, సెప్టెంబర్ 28: మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మరిపెడ ఏడీఏ విజయచంద్ర శనివారం అకస్మిక తనిఖీ చేశారు. నమ్మకమైన కంపెనీల నుంచి ఎరువులు, పురుగు మందులను రైతులకు ఆధార్ కార్డు ద్వారా విక్రయించాలన్నారు. స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని, పీవోసీ మిషన్ ద్వారానే అమ్మాలని, పీసీలు, ఎరువుల 0 ఫామ్‌లను లైసెన్సుకు జత పర్చాలన్నారు. తప్పనిసరిగా రైతులకు రశీదు ఇవ్వాలన్నారు. ఆయన వెంట మండల ఏవో నర్సింహారావు ఉన్నారు.

అనుమతులు లేని ఎరువులు విక్రయిస్తే చర్యలు

గార్ల: ఎలాంటి అనుమతులు లేని కంపెనీల ఎరువులు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ అజ్మీరా శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఎరువుల డీలర్ల గోదాముల్లో ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన ఎరువులు, అనుమతులున్న వాటిని మాత్రమే విక్రయించాలన్నారు. మండల ఏవో రామారావు, విస్తరణ అధికారిణి రాజ్యలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

కార్మికుల ప్రయోజనాలు కాపాడే శక్తులుగా ఎదుగాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలరాజు

తొర్రూరు, సెప్టెంబర్ 28: కార్మికవర్గ ప్రయోజనాలు కాపాడే శక్తులుగా బలపడాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఏఐటీయూసీ శిక్షణ తరగతులను మండల కేంద్రంలోని లయన్స్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఓమ భిక్షపతి ఆవిష్కరించారు. శిక్షణ తరగతుల ప్రిన్సిపాల్‌గా బీ అజయ్‌సారథిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం మాజీ అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి నవీన్, నాయలు బందు మహేందర్, శంకర్, భాస్కర్, జ్యోతి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

కొమురయ్యకు నివాళి


కొమురయ్యకు నివాళులర్పిస్తున్న క్రీడాకారులు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 28: ఇనుగుర్తికి వాలీబాల్ ఆటను పరిచయం చేసిన టీచర్ కందునూరి కొమురయ్యకు శిష్యులు నివాళులర్పించారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా గ్రామంలోని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్న వెంటకనారాయణ మాట్లాడారు. కే వెంకన్న, బొబ్బిలి వెంకన్న, వద్దిరాజు పెద్దవెంకన్న, పీ రాజేందర్‌రెడ్డి, కన్న సాంబయ్య, బీ చంద్రయ్య, జీ నాగన్న, గడ్డం శ్రీకాంత్, టీ కుమార్, కవి శీలం రాజిరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బయ్యారం, సెప్టెంబర్ 28: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏ వీరస్వామి, ఎన్ఎస్ఎస్ పీవో సంతోష్ అన్నారు. శనివాం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలో పిచ్చి మొ క్కలు, ముళ్లచెట్లు, ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. అవగాహనతో ప్రతి ఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రత కోసం కృషి చేయాలన్నారు.

జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల, సెప్టెంబర్ 28: జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆమె హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎలాంటి ర్యాగింగ్‌లకు పాల్పడొద్దని, ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై జీనత్‌కుమార్, ఉపాధ్యాయులు సోమన్న, రవీందర్, జోగ్యనాయక్, రాంబాబు, ప్రసాదరావు, సుజాత, స్రవంతి, సంధ్య, చాప్లా, విమల సత్యనారాయణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

దంతాలపల్లి, సెప్టెంబర్ 28: గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పైపులైన్, గేట్‌వాల్స్ మరమ్మతులను వెంటనే చేసపి తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎంపీవో అఫ్జర్ పాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ సురేందర్

జాషువా జీవితం నేటి తరానికి ఆదర్శం

తొర్రూరు: జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి హెచ్ఎం తనూజా

తొర్రూరు, సెప్టెంబర్ 28: సమాజంలో నిస్తేజాన్ని తొలగించి తన కవితల ద్వారా చైతన్యం నింపిన కవి గుర్రం జాషువా జీవితం నేటి తరానికి ఆదర్శమని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం జంగా తనూజా అన్నారు. శనివారం మండలంలోని చెర్లపాలెంలో నిర్వహించిన జాషువా జయంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు సూరం ఉపేందర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, కృష్ణ, యాకూబ్‌అలీ, కరుణాకర్, స్వర్ణలత, మల్లయ్య, రాధాబాయి పాల్గొన్నారు.

తెలుగు సాహితీ దిగ్గజం జాషువా

మహబూబాబాద్ రూరల్: గుర్రం జాషువా తెలుగు సాహితీ దిగ్గజమని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం శనిగపురం ఎంపీపీఎస్‌లో జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కులవివక్షకు గురవుతున్న దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో దేవ్‌సింగ్, సునీత, శ్రీధర్, కావ్య పాల్గొన్నారు.

దొంగల హల్‌చల్..

- నక్సలైట్లమంటూ డమ్మీ పిస్టల్‌తో బెదిరించిన వ్యక్తులు
- వృద్ధుడి నుంచి రూ.35వేలు లాక్కొని పరార్


వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై ఝాన్సీ

చిన్నగూడూరు, సెప్టెంబర్ 28: గుర్తు తెలియని వ్యక్తులు డమ్మీ పిస్టల్‌తో వృద్ధుడిని బెదిరించి రూ.35వేల నగదుతో పరారైన ఘటన శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. బాధితుడు సుదగాని వెంకటయ్య కథనం ప్రకారం.. రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంటి తలుపుకొట్టి 'తన భార్యకు దెబ్బలు తగిలాయని డాక్టర్ ఇల్లు చూపించమని' నలుగురు వ్యక్తులు(వారిలో ఒక మహిళ) పిలుస్తుండడంతో వెంకటయ్య తలుపులు తీసిశాడు. ఇంతలో మరో వ్యక్తి మంచినీళ్లు కావాలని అడుగగా, తెచ్చేందుకు లోపలికి వెళ్లడంతో నలుగురు ఇంట్లోకి వచ్చి కూర్చున్నారని తెలిపారు. ఆర్ఎంపీగా తన కొడుకు పని చేస్తున్నాడని, దగ్గరలోనే ఇల్లు ఉన్నదని చెబుతున్న క్రమంలో పక్కనే ఉన్న మరో వ్యక్తి పిస్టల్ తీసి తన చాతిపై పెట్టి బీరువాలో ఉన్న డబ్బు తీసి ఇవ్వాలని బెదిరించాడన్నారు. బీరువా దగ్గరకు తీసుకెళ్లగా భయపడి తాళం తీసి అందులో ఉన్న రూ.35వేలు వారికి ఇవ్వగా, ఎవరికైనా చెబితే చంపుతామంటూ బెదిరించి వెళ్లిపోయారని బాధితుడు పేర్కొన్నాడు. శనివారం తన కుమారుడికి విషయం తెలుపగా పోలీసులకు ఫిర్యాదు చేశాడని, ఎస్సై ఝాన్సీ సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారని వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిఘా పెంచాలని, మండల కేంద్రం శివారుల్లో కొందరు యువకులు విచ్చలవిడిగా మద్యం తాగి రాత్రివేళ ల్లో రోడ్లపై తిరుగుతున్నారని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

'వరి'లో తెగుళ్ల నివారణ జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: వర్షాల వల్ల వరి పంటకు అనేక తెగుళ్లు సోకే ప్రమాదమున్నదని, వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మల్యాల కేవీకే కోఆర్డినేటర్ మాలతి తెలిపారు. ప్రస్తుతం వరికి కాండం తొలిచే పురుగు, సుడి దోమ, బ్యాక్టీరియా వంటి ప్రధానంగా వచ్చే అవకాశం ఉందన్నారు. నివారించేందుకు కార్బస్ హైడ్రోక్లోరైడ్, ఎకరాకు నాలుగు కిలోల గుళికలు, ఇమిడా క్లోపిడ్‌ను పిచికారీ చేయాలన్నారు.